నిట్ ఎదుట ఇటుకాల మధుసూదన్‌రావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

మధుసూదన్‌రావుకు నివాళులర్పిస్తున్న నిట్ ఉద్యోగులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 29 : వరంగల్ మాజీ ఎంపీ, ఆర్ఈసీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఇటుకాల మధుసూదన్ రావు కాంస్య విగ్రహాన్ని నిట్ ఎదుట ఏర్పాటు చేయాలని నిట్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మధుసూదన్‌రావు 60వ వర్ధంతి సందర్భంగా నిట్ ప్రధాన గేట్ ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిట్ అల్యూమిని అసోసియేషన్ నాయకుడు, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, సీనియర్ ప్రొఫెసర్ పులి రవికుమార్, ఉద్యోగ సంఘం నాయకులు మైదం సంజీవయ్య, సుంకరి వేణుగోపాల్, కే కర్ణాకర్, మల్లేశం, వై రాంచందర్, బొట్టు శీను, మునిగాల రవి, బర్ల యాకోబ్‌రెడ్డి, మల్ల వీరస్వామి, తాళ్ల పోచాలు, చంద్ర నారాయణ, ఇసాక్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవి, ఆర్టీసీ రవీందర్, కొలిపాక కరుణాకర్, ప్రమోదు, మునిగాల రవి, బీ లాలు, తార, నద్దునూరి కుమారు, కార్తీక్, శారద, బీ జయంత్, చంద్రనారాయణ పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

కాజీపేట, డిసెంబర్ 29 : రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సికింద్రాబాద్ డివిజన్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ చైర్మన్ కొత్త మురళీకృష్ణ అన్నారు. కాజీపేటలోని సంఘ్ కార్యాలయ ఆవరణలో ఆదివారం లోకో రన్నింగ్ స్టాఫ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎల్పీ, ఏఎల్పీల ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మురళీకృష్ణ హాజరై మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే కార్మికులకు అన్ని విధాల న్యాయం చేస్తామన్నారు. సంఘ్ ఎల్లవేళలా కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ చింత మురళి, స్థానిక చైర్మన్ రవి, వర్కింగ్ చైర్మన్ పాక రాజ్‌కుమార్, సుధాకర్, యోగి పాల్గొన్నారు.

'బతుకు తండ్లాట' కవితా సంపుటి ఆవిష్కరణ

కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 29: యువ కవి, గాయకుడు కార్తీక రాజు తన కవిత్వంలో బతుకు తండ్లాటను స్పష్టంగా చెప్పారని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు పొట్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. కార్తీక రాజు రచించిన 'అలికిడి' కవితా సంపుటిని తెరసం వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రాక్టీసింగ్ స్కూల్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ప్రముఖ కవి బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ బతుకు తండ్లాట కవితా సంపుటి చాలా బాగుందన్నారు. ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ అస్తిత్వ వాద స్పృహ, చారిత్రక దృక్పథం, మహిళలపై గౌరవం, బాల్య జ్ఞాపికలతో నిరంతరంగా కవిత్వంలో కార్తీక రాజు పలవరిస్తున్నాడని చెప్పారు. ప్రముఖ కవియిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ కవి తన చుట్టూ ఉన్న సమాజంలోని వైరుధ్యాలు, ఆవేదన, సంఘటనలను చూసి చలించి, జ్వలించి, కవితాక్షరమైనాడని కొనియాడారు. కార్యక్రమంలో కవయిత్రి గట్టు రాధిక, డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్, బీవీఎన్ స్వామి, తాడిచెర్ల రవి, దేశిని శ్రీధర్, చంద్రరావు, నాగవెల్లి జితేందర్, మందని శంకర్, అనంతోజు మోహన కృష్ణ, పల్లేరు వీరస్వామి, రామ రత్నమాల, కవి అన్వర్, అస్నాల శ్రీను, నిధి, దేవుపల్లి వాణి, పాము భాస్కర్, సోమయ్య, అంజనీదేవి పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్-143 వరంగల్ జిల్లా కమిటీ

ఫొటో జర్నలిస్ట్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొట్టె వెంకన్నను సన్మానిస్తున్న అల్లం నారాయణ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 29 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ హెచ్-143 వరంగల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మహాసభలో జిల్లా అధ్యక్షుడిగా కోరుకొప్పుల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా వాంకిడి శ్రీనివాస్, కోశాధికారిగా రావెల్లి ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా మిట్ట నవనీత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నీలం శివ, కోశాధికారిగా బైరి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అలాగే, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో జర్నలిస్ట్ అధ్యక్షుడిగా గొట్టె వెంకన్న, కార్యదర్శిగా సంపెట సుధాకర్, కోశాధికారిగా చేతి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్ వేణు, జాయింట్ సెక్రటరీగా కే రమేశ్, సభ్యులుగా మధు, మురళి, బండా మోహన్, రఘు, అరవింద్, ప్రసాద్, హరీశ్, మషూక్‌ను ఎన్నుకున్నారు. అలాగే, ఉమ్మడి వరంగల్ జిల్లా వీడియో జర్నలిస్ట్ అధ్యక్షుడిగా కే రామచందర్, ప్రధాన కార్యదర్శిగా సుంచు రామరాజు, కోశాధికారిగా సోటాల సంతోష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్టక్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

LOSTS DOCUMENTS

My name is **Narravula Kiran S/o Venkateshwarlu,** R/o Incherupally, Venkatapur Mandal, Mulugu District. I lost my land Regd. Documents Gift Deed No. **5095/2016** While Travelling from Kesamudram (Stn.) to Korukondapally on my bike, so if found Please let me know Contact Number:
9705403712

WANTED

jobs Apply Now!

★ఒమేగా హాంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య


సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న చీఫ్ ఇంజినీర్ చాణక్య, అధికారులు

వరంగల్,డిసెంబర్ 29 : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అధికారులను ఆదేశించారు. ఆదివారం గ్రేటర్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాశీబుగ్గ, లష్కర్ సింగారం, బాబు క్యాంప్, కాజీపేట, వెంకటాద్రి నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించి, సర్వేను పరిశీలించారు. సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదులో సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే యాప్‌లో సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సర్వే పారదర్శకంగా నిర్వహించి, ఇళ్లు లేని నిరుపేదలను లబ్ధిదారులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, బల్దియా డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఆర్‌వోలు శ్రీనివాస్, షహజాదీ బేగం, సరేయర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

సుబేదారి, డిసెంబర్ 29 : వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ బండారి కిరణ్ నవంబర్ 6న గుండెపోటుతో మరణించాడు. ఈ మేరకు బాధిత కుటుంబానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదివారం రూ.60వేలు ఆర్థికసాయం అందజేశారు.

నేటి బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్, డిసెంబర్ 29 : గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగే గ్రీవెన్స్‌ను పరిపాలనా కారణాలతో రద్దు చేసినట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేటర్ ప్రజలు గమనించి వినతులు, ఫిర్యాదులు ఇచ్చేందుకు కార్యాలయానికి రావొద్దని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

భీమదేవరపల్లి, డిసెంబర్ 29 : సిద్దిపేట -హనుమకొండ ప్రధాన రహదారిపై గట్లనర్సింగాపూర్ సమీపంలో ఆదివారం రాత్రి ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. జనగామ జిల్లా చెల్పూర్ మండలం వెంకటాద్రిపేట గ్రామానికి చెందిన కందుల మధు ద్విచక్రవాహనంపై వెళుతుండగా కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో మధుకు తీవ్ర గాయాలు కాగా, 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు అతడికి చికిత్స చేశారు. అతడి రెండుకాళ్లు, చేయి విరగడంతోపాటు తలకు గాయమై తీవ్ర రక్తస్రావమైంది. చికిత్స నిమిత్తం మధును ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ముల్కనూరు ఎస్సై సాయిబాబు తెలిపారు.

రోడ్డుపై కర్రను ఢీకొన్న బైక్
బాలికకు గాయాలు

శాయంపేట, డిసెంబర్ 29 : రోడ్డుపై అడ్డుగా పెట్టిన కర్రను బైక్‌పై వెళ్తూ ఢీకొనగా ఒక బాలికకు గాయాలైన ఘటన శాయంపేటలో ఆదివారం జరిగింది. పోలీస్‌స్టేషన్ పక్కనే ప్రధాన రోడ్డుపై ఒకరు ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోడ్డుపైనే ఇసుక పోసి పనులు చేస్తున్నప్పటికీ నిర్వాహకులు ఎలాంటి హెచ్చరికలు బోర్డులు పెట్టకుండా డివైడర్‌కు అడ్డుగా ఒక కర్రను పెట్టారు. అయితే, పత్తిపాక నుంచి ఒక వృద్ధుడు తన బైక్‌పై మనవరాలిని పరకాలలోని కాలేజీకి తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై అడ్డుగా పెట్టిన కర్రను గమనించక ఢీకొట్టి కిందపడిపోయారు. దీంతో వెనుక కూర్చున్న మనవరాలు ఆమని కిందపడగా ఆమె కాలికి గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను వెంటనే దవాఖానకు తరలించారు. రోడ్డుపై రక్షణ చర్యలు తీసుకోకుండా పనులు చేయవద్దని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

వృక్షశాస్త్రంలో భగీరథ్‌కి డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 29 : కాకతీయ యూనివర్సిటీ వృక్షశాస్త్రంలో రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సహాయ ఆచార్యులు గోగికర్ భగీరథ్‌కు డాక్టరేట్ లభించింది. డిగ్రీ కాలేజీల్లో విధులు నిర్వర్తిస్తూ పార్ట్‌టైం విధానంలో 'సోరాలియా కోరిలిఫోలియా అనే ప్రమాదపుటంచున ఉన్న ఔషధ లెగ్యూకు మొక్క ఇన్‌విట్రో ప్రొపగేషన్, ఫైటోకెమికల్ స్క్రీనింగ్, యాంటీమైక్రోబియల్ అధ్యయనాలు' అంశంపై కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎండీ ముస్తఫా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా భగీరథ్‌ను కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

జంక్షన్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు

సుబేదారి, డిసెంబర్ 29 : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా హనుమకొండ సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు ఆదివారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 150 మంది సిబ్బంది పలు జంక్షన్లలో తనిఖీలు చేపట్టారు. వాహనాలను పరిశీలించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్రాల సరిగాలేని వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణరెడ్డి, సతీశ్, రవికుమార్, హనుమకొండ సబ్ డివిజన్ పరిధి సిబ్బంది పాల్గొన్నారు.

సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేయాలి

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదనాచారి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 29 : సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా సభ్యులు కృషి చేసినప్పుడే గమ్యాన్ని చేరుకుంటామని, ఐక్యతతోనే జాతి మనుగడ ముడిపడి ఉందని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా శ్రీకామాక్షీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహిళా సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం హనుమకొండలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు గుగ్గిళ్ల శశిరేఖ అధ్యక్షతన, ప్రధాన సలహాదారులు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు సమన్వయంతో నిర్వహించిన సమావేశంలో సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదన్నారు. జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టడమే పరమావధిగా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటాచారి, హైకోర్టు న్యాయవాది పెందోట శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ రామాచారి, కోశాధికారి దంతోజు యశోద, అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ, కోశాధికారి నీలోజు అరుణ, సహాయ కార్యదర్శి పెందోట రమాదేవి, ఉపాధ్యక్షులు చెంగెల్లి హేమలత, కర్ణకంటి భారతి, కొత్తగట్టు మనోహర, దుద్దుకూరి పుష్పలీల, కొక్కొండ అమల, కార్యదర్శులు వంగల కల్పన, మడుపు మంజుల, మట్టెవాడ ఉమా మహేశ్వరి, కార్యవర్గ సభ్యులు కజాంపురం అశ్విని, చిలుకూరి రజిని, గుంటోజు పావని, శ్రీరామోజు నాగరాణి, మహారాజ సుజాత, సంస్థ సలహాదారులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెందోట సురేశ్‌కుమార్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెందోట చక్రపాణి, వీణవంక సదానందం, రాష్ట్ర సంఘం కార్యదర్శి నీలోజు శ్రీనివాస్, వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు బండ్లోజు నరసింహాచారి, రాష్ట్ర సంఘం కార్యదర్శి, ఉమ్మడి జిల్లా వోపా వర్కింగ్ ప్రెసిడెంట్ పొడిచెట్టి విష్ణువర్ధన్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి, గాజోజు రాధ, కార్యదర్శి సుంకోజు లక్ష్మీ, సంస్థ ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌ప ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

హనుమకొండ, డిసెంబర్ 29 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె 24వ రోజుకు చేరుకొంది. ఈ సమ్మెకు అన్ని వర్గాలు తమ మద్దతును ప్రకటిస్తున్నాయి. సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు వీ జనార్దన్, ఎం సతీశ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్కు ఎదుట సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి, తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె వల్ల పనులు నిలిచిపోయాయని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు హడప్సా, వడప్సాల పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల రెండు జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో విలీనం చేయాలి

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కోరారు. ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. అలాగే, పీఆర్టీయూ టీఎస్ ధర్మసాగర్, వర్ధన్నపేట, వేలేరు మండలాల కార్యవర్గ సభ్యులు కూడా సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు.

జయగిరి రోడ్డులో డేంజర్ మలుపు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- సాయంత్రం వేళలో జరుగుతున్న ప్రమాదాలు

రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మలుపు

హసన్‌పర్తి, డిసెంబర్ 29 : మండలంలోని జయగిరి నుంచి హసన్‌పర్తి వెళ్లే రోడ్డులో రైల్వే గేటు దాటగానే గురుకుల మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా చెట్లు ఉండడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతునానరు. జయగిరి శివారులో క్రషర్, గ్రానైట్ క్వారీలు అధికంగా ఉండడంతో ఈ దారి వెంట నిత్యం భారీ వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. వందల సంఖ్యలో లారీలు వెళుతుంటాయి. ఇదే మార్గంలో రైల్వే ట్రాక్ కూడా ఉంది. రైల్వే గేటు వేసి, తీసినప్పుడు వాహనాలు ఒక్క సారిగా వెళడంతో మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలను గమనించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. సాయంత్రం అయితే చాలు వాహనాల వెనుక నుంచి వచ్చే దుమ్ము ధూళితో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే సంబంధింత అధికారులు చర్యలు తీసుకొని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించి, ప్రమాదాలు జరుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

రక్తదానం ప్రాణదానంతో సమానం

ధర్మసాగర్, డిసెంబర్ 29 : రక్తదానం ప్రాణదానంతో సమానమని పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో రాజేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని రక్తాదానం చేసిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు వంద మంది రక్తదానం చేశారు.

ఆ స్థలం పక్కాగా పార్కుదే..!
స్పష్టం చేసిన రెవెన్యూ అధికారులు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 29: వరంగల్ 12వ డివిజన్ తుమ్మలకుంటలోని సర్వే నంబర్లు 411, 422, డీపీ నంబర్లు 89/81లోని 1248 గజాల స్థలం పక్కాగా పార్కుదేనని రెవెన్యూ అధికారులు తేల్చారు. ఈ స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ నిర్మించగా, కలెక్టర్ ఆదేశాలతో వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ సమక్షంలో గ్రేటర్ అధికారులు శనివారం కూల్చివేశారు. అనంతరం తహసీల్దార్ ఆదివారం సర్వేయర్‌తో సర్వే చేయించారు. ఈ స్థలం గతంలోనే మున్సిపల్ లేవుట్ ప్లాట్‌గా చేశారని, ఇది పార్కుకు సంబంధించిన స్థలమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ స్థలంలో స్థానికుల కోరిక మేరకు పార్కు నిర్మించాలని మంత్రి కొండా సురేఖను కలిసి విన్నవించనున్నట్లు చేనేత సంఘం నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు తెలిపారు.

అలరించిన 'వసంత రాజీయం'

హసన్‌పర్తి, డిసెంబర్ 29 : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో భీమారంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న పందిళ్ల శేఖర్‌బాబు స్మారక నాటకోత్సవాలు కొనసాగుతున్నాయి. సాహితీవేత్త గిరిజా మనోహర్‌బాబు అధ్యక్షతన మూడో రోజు ఆదివారం తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రాంచందర్‌రావు రచించిన వసంత రాజీయం అనే చారిత్రక పద్యనాటకాన్ని సోమ అంజిరెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించారు. అనంతరం రంగస్థల నటుడు, దర్శకుడు టీ కృష్ణ, మేకప్ ఆర్టిస్టు పరమేశ్‌ను సన్మానించారు. సాహితీవేత్త బూర సురేందర్, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి, ఆకుల రాజేందర్, సోమయ్య, పందిళ్ల రమేశ్‌బాబు, జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఓడపెల్లి చక్రపాణి, మాడిశెట్టి రమేశ్, ఆకుల సదానందం, నాగరాజు, లక్ష్మీకాంతారావు, దేవరాజు, రవీందర్, బాలాజీ, సీత, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

పరమేశ్‌ను సన్మానిస్తున్న సంస్థ సభ్యులు

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

పరకాల, డిసెంబర్ 29 : ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రుణం కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి కొద్ది మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని తెలిపారు. ఇటీవల నాలుగో విడుత కూడా రుణమాఫీ చేసినట్లు ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు వారి ఖాతాల్లో నగదు జమ చేయలేదని పేర్కొన్నారు. దీంతో చాలా మంది రైతులు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. రూ. రెండు లక్షల పైబడి వ్యవసాయ రుణం ఉన్న రైతులు అప్పులు తెచ్చి బ్యాంకులకు కట్టారని, దీంతో వారిపై అధిక వడ్డీ భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు ప్రతి రైతు కుటుంబానికి భేషరతుగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

రైతులకు అందుబాటులో యూరియా

దామెర, డిసెంబర్ 29 : మండలంలోని రైతులకు యూరియా, నానో యూరియా అందుబాటులో ఉందని పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు తెలిపారు. ఊరుగొండ పీఏసీఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో మొక్కజొన్న, వరి పంటలతోపాటు ఆకుకూరలు, కూరగాయాల పంటలను సాగు చేసేందుకు రైతులకు కావాల్సినంత యూరియా ఉందని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు పట్టాదార్ పాసుపుస్తకం జిరాక్స్‌లను కార్యాలయంలో అందజేసి తీసుకెళ్లాలని సూచించారు.

రాజేశ్‌ను సన్మానిస్తున్న ఓసీ సంఘాల బాధ్యులు

అవార్డు గ్రహీత బొల్లం రాజేశ్‌కు సన్మానం

న్యూశాయంపేట, డిసెంబర్ 29 : అంకాలజిస్ట్, హిమటాలజిస్టుగా తనకంటూ ప్రత్యేక గుర